

# ఆవిడతో పరిచయం

శ్రీ శ్రీ వాస

౧

ఆ అమ్మాయికీ నాకూ పరిచయం కలిసిందని మా ఆవిడకు బాగా తెలియదు. ఆ అమ్మాయి తల్లీ తండ్రీ ముసలివాళ్లు. అమ్మాయికి ఇరవై ఏళ్లయినా నిండనిదే ఇల్లు పట్టవలసి వుంటుందని ఎవరు మాత్రం అనుకోంటారు? ఆమె యౌవ్వనం అంతా అడివిగాచిన వెన్నెల. అప్పుడప్పుడూ ఆ సుందరవదనం, ఆగులాబీ రేకుల్లాంటి పెదిమలు, చెంపకు చారడేశి కళ్లు (సోగలై విశాలలై) ఆ తలకట్టూ నాకు జ్ఞాపకం వస్తూ వుంటాయి. మా ఇద్దరికీ స్నేహము ఎలా వొచ్చిందంటే ఇద్దరమూ వకే కళాశాలలో వకే తరగతిలో చదువుకున్నాం. నా అదృష్టంవల్ల నేను (ఇంటర్) గట్టెక్కినాను. పాపం శాంత తప్పిపోయింది. ఇద్దరం కలిసి చదివేము, నమరూ బెమురూ లేకుండా. నేను ఎంతో జాగ్రత్తతో ఆమె విషయంలో సంచరించినాను. అప్పుడప్పుడు మమ్మల్ని గురించిన Scandals వినేవాళ్లము. మేము లెక్కచేస్తేకదూ?

కాలేజీలో చదువు అయ్యాక ఓ ఇంటివాణ్ణి అయినాను. నిరుద్యోగ సమస్యలో కొట్టుకుంటూ ఎలాగో జీవనోపాధి చేస్తూ కాపురం చేస్తున్నా శాంతంగారింటి ప్రక్కనే. ఆ అమ్మాయి తల్లితండ్రులు మమ్మల్ని గురించి Bad గా అర్థంచేసుకుని నన్ను అసహ్యించుకొన్నారు.

నేను ఉదయం కాలకృత్యాలు తీర్చుకుని గదిలో కిటికీ తెరుచుకుని ఏదో వ్రాసుకుంటూ కూర్చునే వాణ్ణి. ఇంట్లో మా ఆవిడ గిజాగా వుండేది. నేను కూర్చొన్న గది కిటికీలోనుంచి చూస్తే అవతల వాళ్లయింటి పడక గది కనపడుతుంది. నన్నుచూసి ఆ అమ్మాయి దీనంగా

తల దువ్వుకుంటూనో లేక ముఖంమీద స్నో రాచు కొంటూనో చాలాసేపు కాలవిలంబనం చేసేది; తన నిశితములైన వీక్షణాలు విసరివేసేది. వ్రాసుకొనే నా దృష్టి పేపరుమీద ఎందుకు వుంటుంది ఇంకా? ఒకసారి ఆమెకేసి తేరి పార చూస్తోంటే మా ఆవిడ పిల్లి నడకతో వచ్చి నా కళ్లు మూసినది. అవతల ఇంటి పడకగది కిటికీదగ్గర తారసిల్లే శాంత చటుక్కున పారిపోయింది. నేను మా ఆవిడను బోల్తా వేయాలని ఏదో అనపోతోవుంటే మా ఆవిడ తనంతట తాను 'అయితే వంట ఏమిటి చెయ్యను'' అంది. 'మరిచిపోయాను. ఏం చేస్తార్'; నా ప్రశ్న గ్రహించి 'ఆలోచిస్తో మనస్సు ఎక్కడో వుంచుకుని కూర్చోంటే మీ అభిప్రాయం నాకేం తెలుస్తుంది' అన్నది.


ఎలాగో డైలాగ్ మార్చాలని ప్రయత్నించి కృతకృత్యుణ్ణి అయ్యేవాణ్ణి. అమాయికురాలు నాబాతాఖానీలో పడిపోయి అడగ దల్చుకున్నది కాస్తా మర్చిపోయింది.

## ౨

ఒకరోజున ఆకాశం మేఘావృతం అయినది. గాలి కూడా మాంద్యంగా వీస్తోంది. ఉదయాన్నే లోకం అంతా హుషార్‌గా వుంటూవుంటే పాపం శాంత దీనవదనంతో ఇంట్లో పోరుపడలేక గిజగిజ వొణుక్కుంటూ బింది చంక నెట్టుకుని చెరువుకు బయలు దేరింది. 'తీరా యక్షే చెప్పించి కూతురిచేత బిందెలు చెరువునుంచి మోయించడానికేనా' అని అంతా ప్రశ్న వేస్తే తండ్రి ముండావాడు మారుమాట లేదుట.

కళ్లమ్మట కారేనీరు తుడుచుకోంటూ, ముఖానపడే అలకలు సర్దుకోంటూ, మలయమారుతోచ్చలితమైన లేదీగలాగ నడుస్తూ చెరువుకు వెళ్లింది.

నేను ఇంట్లో స్నానం చెయ్యమని మా ఆవిడ బలవంతం చేసినా లెక్క చెయ్యక చెరువుకు వెళ్ళినాను.



నేను చెరువుగట్టుమీదికి వచ్చేసరికి అక్కడ జనమంతా గోలుగోలుమంటూ 'అయ్యో పాపం చిన్నపిల్ల' అంటున్నారు. వక్కరూ నీళ్లలోదిగి రక్షించరు. ఏమిటా అని మానేసరికి కాలవలో పీకిదాకా మునిగిపోయి ఖంగారుబడుతూ బింది వదలిపెట్టి, నీళ్లు త్రాగుతూవున్న శాంతను చూచాను. నేను అమాన్తము నీళ్లలోకి దుమికి ఆమె తల వెంట్రుకల్ని పట్టుకున్నా. లాభం లేక పోయింది. మనిషిని అమాంతం కావిట వేసుకొన్నా. నా బాహువుల్లో శాంత నలిగిపోతోంది. శరీరం అంతా పులకాంకురమైంది. ఆ విడ వొళ్లు కాకరకాయలాగ గరి పొడిచింది. ఆమె కళ్లు విడిచీ విడువనే పద్మములాగ వున్నది. మార్షణాన పైట కొంచెం తొలిగిపోయింది. పాపం ఆమె కట్టుకున్న చీర తడి ముద్దయిపోయింది; నీళ్లు కారుతోంది.

ఇంట్లో తెలుస్తుందేమోనని ఖంగారు శాంతకు.

* * * *

తన కృతజ్ఞత దీనమైన చూపుతో express చేసింది.

'నాకోసం మీరింత త్యాగం......'' మాట finish కాలేదు. 'అబ్బే ఇదో పెద్ద త్యాగమా? వస్తూవుంటాయి ఇబ్బందులు ఎవళ్లకేనా? మానవులం కదా?''

సంగతి ఇంటిదగ్గిర తెలిసింది.

పాపం శాంతను ఎంత బాధించారో తెలియలేదు.

## 3

మా అవిడ పుట్టింటికి వెళ్ళినరోజులు—ఇంక మరి నాకు స్వేఛ్ఛలేదూ! నేనే స్వయంపాకం, హోటలుకు వెళ్లలేక. పులుసు పెట్టడానికి కరివేపాకు కావలసివచ్చి పెరట్లోకి వచ్చాను. శాంతంగారికీ మాకూ జాయింటు పిట్టగోడ వుంది. గోడమీద శాంతంగారి దొడ్లో వున్న కరి వేపచెట్టు కొమ్మ వకటి వున్నది. నేను గోడ మీదికి ఎగబ్రాకి కొమ్మలు వంచి పుచ్చుకొని ఆకులు కోసుకుంటున్నా.

చెట్టుక్రిందనే చిన్న బట్టతో వున్న శాంత తడిబట్టలు కొమ్మకు అరవేస్తోంది.

అకస్మాత్తుగా 'అమ్మదొంగా అంతపనే. చెప్పకుండా' నవ్వు ఆపుకో లేకపోతూ అన్నది. ఆ కళ్లు ఎంత అమాయికత్వాన్ని చూపిస్తున్నవి; పైట సదుకుంటూ నిలవబడ్డది. దొడ్లోకి ఎవరైనా వస్తున్నారేమోనని అటూ ఇటూ చూచింది. నా చేతుల్లో కరివేపాకు కోసి పడేశింది. నా బుగ్గమీద తన చిన్నిచేత్తో ఒక్క చిటిక మృదువుగా వేసింది. తన్మయత్వం వొచ్చింది నాకు.

'శాంతా' ముసలాయన కోపగించాడా చెరువు దగ్గిర జరిగిన దానికి?',

'నాకు ఆ సంగతి చెప్పకండి......సరే గాని. స్వయంపాకమా ఏమిటి? పోనీ నేనయినా అత్తెసరు చెయ్యడానికి కొంప దాట వీలులేదు.'

'మొగాళ్లపని ఇంతే...ఆడాళ్లు లేకపోతే.'

* * * *

సరే ఆ రోజు కూడు తినేటప్పటికి 11 గంటలు వేశారు కోట్లో.

## ౪

మా అవిడ ఇంటికి వొచ్చాక......

'ఇల్లు జాగ్రత్త' అని చెప్పి తల్లీ తండ్రీ పెండ్లికి వెళ్లారు శాంతను ఇంట్లో వదలిపెట్టి. శాంతకు ఎంతో కోపం వొచ్చింది. ఏంచేస్తుంది. స్వతంత్ర శక్తి లేదాయిరి?

సాయంకాలం వాళ్ల యింటికి వెళ్లాను.

'రండి లోపలికి' అని మృదువుగా కొకలీస్వరంలో అన్నది లోపల్నించి శాంత. లోపలికి వెళ్లాను. పడక కుర్చీలు దగ్గర సావేసి ఒకదాన్లో నన్ను విశ్రాంతి తీసుకోమన్నది.

'శాంతా ఈ హడావిడి ఎందుకు?'

''మీకు కాఫీ పెట్టాలని.''

''ఇప్పు డెందుకులే—ఎందుకు పాపం శ్రమ నీకు.''

''ఈ మాత్రానికేనా.''

కాఫీ కప్పులో పోసి నాకు యిచ్చింది. తాగేశా కడుపు పట్టినంత. తనూ పడక కుర్చీలో Rest తీసుకొంటూ తన సొంతసోది నాతో చెప్పుకున్నది. తన సొగసైన పట్టు కుచ్చులువంటి కురులు తీయిస్తారనీ, ఇంక రంగు చీరలుకట్టే యోగ్యత వుండదనీ ఇల్లు కదలనియ్యరనీ తల్లి తండ్రీ విషయం చెప్పింది.

పాపం శాంత కళ్లు నీళ్లతో గిర్రుమన్నాయి.

ఆమె దుఃఖాన్ని చూసి జాలిపడి సూర్యుడు పశ్చిమాంబుధిలో గ్రుంగిపోయాడు. ఆమె దుఃఖం నన్ను వశపర్చుకుంది. అలకలు దువ్వుతూ బెంగ పడవద్దని శరణాలయంలో చేర్పించి ఎలాగైనా పెళ్లి చేయిస్తానని చెప్పి ఓదార్చాను. హఠాత్తుగా నాచుట్టూ అరుసున్నాలాగ శాంత దేహం వున్నది. వొణికిపోయాను. ఆమె

నేత్రాలు కొంచెం ఎర్రబారినాయి. ముఖం వొంచుకుని క్షమించమని వేడుకున్నది. పరవాలేదన్నాను.

"శాంతా నిన్ను పెళ్ళాడ్డానికి నేను వీలుండదన్న సంగతి తెలుసు కనుక నే పెళ్ళాడను. శరణాలయంలో చేర్పిస్తా."

తన డైరితీసి నాకు చూపిస్తోంది దీపం వెల్గించి. నేను వొంగి పుస్తకంలో ముఖంపెట్టి చూస్తున్నాను. అది కొంపతీసి పెత్తనానికి వచ్చినట్లు వచ్చి మా ఆవిడ ఓరవాకిలిగా వేసివుంటే తలుపు సందులోంచి నీడ చూసి మేము ముద్దు పెట్టుకున్నామని భ్రమపడి ఇంట్లోకి వెళ్ళి ముసుగు పెట్టుకుని పరున్నది,


ఏమీలేదని బ్రతిమిలాడేను. ఎలాగయితేనేం మనస్సు కొంత శాంతపర్చాను.

మరునాడు నాకంటె ముందుగా సాయంకాలము చీకటి పడ్డాక పెత్తనానికి వెడతానని వెళ్ళింది మాఆవిడ శాంతగారి ఇంటికి వెళ్ళినట్లు నాకు తెలియదు. చీకటి పడింది బాగా. కొంతసేపుంది శాంతగారింటికి వెళ్ళాను. శాంత వంటయింట్లో వున్నట్లు తెలియదు. హాలులో అంతా చీకటి. కుర్చీలో ఎవరో వున్నట్టు కనపడింది. శాంత అనుకుని 'ఏం శాంతా అలావున్నావ్' నేను దగ్గిరికి వెళ్ళాను అలా అంటూ.

బ్యాటరీ లైటువేసింది...చూస్తే మా ఆవిడ. నేను తల వొంచుకున్నా.

'మొగాళ్ళను నమ్మవచ్చా జన్మలో' అన్న మా ఆవిడ మాటలు చెవులలో మ్రోగుతాయి.

గృహమును వినోదింప జేయుటకు శిశువుల ఆరోగ్యమే కారణము.




గర్భములో జనించు బల్ల, గడ్డ (Liver & Spleen) వ్యాధులనుండి శిశువులను రక్షింపుడు.

జమ్మి వెంకటరమణయ్యగారి

ఔషధరాజము లివర్ & స్ప్లీను వ్యాధులను కుదుర్చుటయందు అసమానమైనదనియు, అద్భుతమైనదనియు అనేక వైద్యప్రముఖులచే సర్టిఫై చేయబడినది.

మరా:—మాదిరి ఔషధముల చూచి మోస పోకుడు.

మదరాసు:
8, శాలై వీధి, మైలాపూరు.

కలకత్తా:
125, హారిశాన్ రోడ్డు.